రంగు రంగుల రంగేళి.. వసంతాల కేళీ...

నేడు హెూలీ పండుగ

విశాలాంధ్ర-పులివెందుల: హెూలీ వస్తుందంటే చాలు.. దేశమంతా ఒకటే పండుగ, దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలల్లో ఇదీ ఒకటి. , ఈ పండుగనే సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు చెబుతున్నాయి. హెూలీ అంటే అగ్గి లేదా అగ్నితో పునీతమైందని అర్థం. ప్రతియేటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండు గను హెూలీ, కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా పిలుస్తారు. హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో

2



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 14 మార్చి, 2025 | 8 పేజీలు

రాయచోటి పట్టణం మతసామరస్యానికి ప్రతీక:మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాయచోటి పట్టణం మతసామరస్యానికి ప్రతీక అని పట్టణంలోని హిందూ ముస్లింలు ఎప్పటికీ సోదర భావంతో మెలగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని కలెక్టర్ ఛాంబర్ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి హిందూ ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని గాంధీ బజార్ నందు మార్చి 4వ తేదీ సాయంత్రం జరిగిన పరిణామాల వల్ల జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ఆపోహలు తలెత్తయన్నారు. అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించే ప్రజల మధ్య కొన్ని వర్గాల వల్లమార్చి 4 వ తేదీ సాయంత్రం చిన్న గొడవ జరిగిందని అప్పటినుంచి పట్టణంలో పోలీస్ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేసి ఈ వారం రోజులలో ఎటువంటి

ఘర్షణలు జరగకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు పగడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆ తర్వాత మరుసటి రోజు నుంచే ప్రజలు తమ తమ వ్యాపారాలు చేసుకుంటూ వారి పనులు వారు చేసుకోవడం జరిగిందన్నారు.గత 40 సంవత్సరాల నుంచి రాయచోటి పట్టణం ఎదిగే కొద్ది మేము మా కుటుంబ సభ్యులము రాయచోటి ప్రాంత ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పనిచేయడం జరుగుతుందన్నారు.మండిపల్లి కుటుంబం ఉన్నంతవరకు రాయచోటి పట్టణంలో రెండు వర్గాల మధ్య ఉన్న ప్రేమ అభిమానం ఎల్లవేళలా అలాగే ఉంటూ ప్రజలందరూ కలిసిమెలిసి జీవిస్తారన్నారు. ఈ ఘటనలో బాధ్యులపై మాత్రమే చర్యలు తీసుకోవాలని ఎటువంటి సంబంధం లేని అమాయకులపై కేసులు పెట్టకూడదని పోలీసు వారికి సూచించడం జరిగిందన్నారు.ఎవరో కొంతమంది కావాలని సోషల్ మీడియాలో చేసిన దుష్ప్రచారాల వల్ల పట్టణంలో జరిగిన చిన్నసమస్య రాష్ట్రవ్యాప్తంగా ప్రాకిపోయిందన్నారు. ప్రస్తుతం రాయచోటి పట్టణంలో ఉన్న 144 సెక్షన్ ను తొలగించడం జరిగిందన్నారు.రాబోయే రోజులలో ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు రంజాన్ తర్వాత మరొక పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి హిందూ ముస్లింలు ఎల్లవేళలా కలిసిమెలిసి జీవించేందుకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15న జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి చెత్త రహిత జిల్లాను రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర, పి4 సర్వే, గృహ నిర్మాణ ప్రగతి, జిల్లా జిడిపి పెంచడానికి

2

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

క్షేత్ర స్థాయి పర్యటనలు చేసి ఖచ్చితమైన నివేదికలు పంపండి: కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నవని అందుకు సంబంధించి పనుల అనుమతులను జాప్యం చేయక సంబంధిత అధికారులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రెవెన్యూ సదస్సులు, గ్రామ సభలు, పౌర సరఫరాల పంపిణీ తదితరులపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ

2

కడప నగరంలో పడకేస్తున్న అభివృద్ధి పనులు

బిల్లులు కాక ఆగిన పనులు కొన్ని టెండర్లు - పూర్తయిన పనులు చేస్తుంటే అడ్డుకుంటున్న నాయకులు -పడకేసిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ పనులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో అభివృద్ధి పనుల వేగం రోజు రోజుకు పడకేస్తున్నది. నగర పరిదిలో వివిధ అభివృద్ధి పనులకు అధికారులు టెండర్లు పిలిచారు. ఈ పనులను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్‌లు ముందుకు వచ్చినా చాలా చోట్ల నాయకులు పనులు జరుగకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు కాంటాక్ట్రర్‌ల నుండి వినిపిస్తున్నాయి. మరికొంతమంది కాంట్రాక్టర్‌లు పనులు చేసినప్పటికీ వాటి బిల్లులు కార్పొరేషన్ అధికారులు చెల్లించక పోవడంతో కొత్త పనులు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఫలితంగా నగర అభివృద్ధి పడకేసింది. కడప నగరంలో చిన్న చినుకు రాలితే చెరువును తలపించేలా కడప ఆర్టిసి బస్టాండ్ వద్ద రోడ్లపైకి నీళ్లు వచ్చి చేరుతున్నా వర్షాకాలంలో ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారేది. నగరంలో వర్షపు నీటిని బయటికి తీసుకెళ్లేందుకు వైసీపీ ప్రభుత్వం రూ.69 కోట్లతో స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ పనులను ప్రారంభించింది. రూ.69 కోట్ల నిధులను 22 పనులుగా చేసి 53 కోట్ల రూపాయలకు అగ్రిమెంట్ కూడా పూర్తయ్యాయి. చేసిన పనులకు సకాలంలో బిల్లులు అందకపోవడంతో కాంట్రాక్టర్లు చేతులెత్తి వేసినట్లు తెలుస్తోంది. పనులు చేసే కార్మికులు సకాలంలో డబ్బులు అందకపోవడంతో పనులు చేయకుండా

వెనుదిరిగినట్లు తెలుస్తోంది. కడప నగరంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా రీత్యా నగరపాలక సంస్థలో నిత్యం ఎక్కడో ఒకచోట అభివృద్ధి పనులు జరగవలసి ఉంది.

2

కడప నగరంలో పడకేస్తున్న అభివృద్ధి పనులు

(మొదటి పేజీ తరువాయి) నగరంలోని మారుతీ నగర్ ఆంజనేయస్వామి గుడి వద్ద రూ 2,70,000 వేలతో టెండర్ పూర్తి చేసుకున్న కాంట్రాక్టర్ అందుకు కావలసిన కంకర సిమెంట్ కార్మికులను సిద్ధం చేసుకున్న సందర్భంలో ఇక్కడ రోడ్డు వేయవద్దంటూ మీకు ఎవరు చెప్పారు అని ఒక రాజకీయ నాయకులు మందలించినట్లు స్థానికుల సమాచారం. ఆర్టీసీ బస్టాండ్ వద్ద స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పనులు ఎక్కడివి అక్కడ ఆపేశారు. దీంతో రోడ్లపై అధిక మొత్తంలో దుమ్ము లేస్తుండడంతో బస్టాండ్‌కు వెళ్లే ప్రయాణికులు ప్రజలకు అసౌకర్యంగా ఉంది. కోటిరెడ్డి సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు చేస్తున్న పని ఆర్టీసీ అవుట్ గేట్ వద్ద పనులు ఆపేశారు. అరకొరగా చేసిన ఆ పని వలన వాహనదారులకు పాదచారులకు అధిక దుమ్ము వస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. ప్రకాష్ నగర్ లోని కాలువ పనులకు నాయకులు పోటీపడి టెంకాయలు కొట్టారు కానీ కాంట్రాక్టర్ కు బిల్లులు కాకపోవడంతో జరుగుతున్న పనులను మధ్యలోనే ఆపేస్తే అరకొర జరిగిన పనులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఏదేమైనా జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు పూర్తయితే కడప నగరంలో కొన్ని ప్రాంతాలు వర్షాకాలంలో మునక నుండి బయటపడినట్లే అని ప్రజలు అంటున్నారు.

నేడు హోలీ

(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమైన ఉత్సవాలలో ఒకటి. ఇది ప్రేమ, స్నేహం, సమానత్వం మరియు సంతోషాన్ని ప్రతిబింబించే పండుగ. హోలీ మాత్రమే కాకుండా, ఇది మానవ సమాజానికి గొప్ప సందేశాన్ని అందిస్తుంది.

దుర్మార్గంపై ధర్మ విజయం

హోలీ పండుగ ప్రహ్లాదుడు భక్తికి నిదర్శనంగా నిలిచి, హిరణ్యకశిపుడు తన అహంకారం వల్ల నాశనం అయిన కథను గుర్తుచేస్తుంది. ఇది నిజమైన ధర్మం ఎప్పుడూ దుర్మార్గాన్ని జయిస్తుందనే సందేశాన్ని ఇస్తుంది.

సామరస్యానికి చిహ్నం

హోలీని రంగుల పండుగగా పిలుస్తారు. వివిధ రంగులు మానవ సమాజంలో ఉన్న భిన్నత్వాన్ని ప్రతిబింబిస్తాయి. హోలీ మనుషుల మధ్య ఉన్న వివిధ భేదాలను తొలగించి, మానవ సంబంధాలను మెరుగుపరిచే సందేశాన్ని అందిస్తుంది. ద్వేషాన్ని మరచి స్నేహాన్ని పెంపొందించుకోవాలి హోలీలో శత్రువులు కూడా ఒకరినొకరు కౌగిలించుకుని, పరస్పరం రంగులు చల్లుకుంటారు. ఇది పాత మనస్పర్థలను విడిచిపెట్టి కొత్తగా స్నేహాన్ని నెలకొల్పుకోవాలనే సందేశాన్ని ఇస్తుంది. ప్రకృతి, మానవుల మధ్య సంబంధం హోలీ సందర్భంగా చలికాలం ముగిసి వేసవి రాకను సూచిస్తుంది. ఇది ప్రకృతి మార్పులను అర్థం చేసుకుని, మనం సహజ వనరులను రక్షించుకోవాలనే సందేశాన్ని ఇస్తుంది.

ఆనందాన్ని పంచుకోవాలి

హోలీ ఒక ఆనందోత్సవం. ఇది మనిషి జీవితంలో బాధలను మరచిపోయి, సంతోషాన్ని పంచుకోవాలనే సందేశాన్ని అందిస్తుంది. హోలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు, ఇది మానవ జీవితంలో ఉన్న సామరస్యాన్ని, ప్రేమను, న్యాయాన్ని, ప్రకృతి రక్షణను, ఆనందాన్ని ప్రోత్సహించే గొప్ప సందేశాన్ని అందిస్తుంది. అందరూ కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవడం ద్వారా సమాజంలోని ఐక్యతను పెంపొందించవచ్చు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి)జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో వేల కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు జరుగుతున్నవని వాటికి సంబంధించి అనుమతులు మంజూరు చేయడంలో అధికారులు ఎలాంటి జాప్యానికి తావివ్వక వెంటనే దరకాస్తును పరిశీలించి నియమనిబంధనలను పాటిస్తూ, జాగ్రత్తగా, పారదర్శకంగా మంజూరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత తహసీల్దార్ వద్దకు వచ్చిన దరకాస్తును 2 రోజుల్లో క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఆర్డీవో లకు పంపాలని, వారు 24 గంటల్లో పరిశీలించి నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. సకాలంలో అనుమతులు ఇవ్వక జాప్యం చేసి అక్రమ మైనింగ్ కు ఆస్కారం ఇవ్వవద్దన్నారు. అలాగే వచ్చిన దరకాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవునా? లేదా కాదా? అన్న విషయాన్ని దరకాస్తుకు క్లుప్తంగా సమాధానం ఇవ్వాలని అన్నారు. గ్రామస్తులు, ప్రజలు, మరి ఎవరైనా పనులలో అభ్యంతరాలు చేస్తే వారితో మాట్లాడి లోటుపాట్లను, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో పౌర సరఫరాల అంశంలో వంట గ్యాస్ పంపిణీ, నిత్యావసర వస్తువుల పంపిణీ, తుకాల వ్యత్యాసం, వస్తువుల లోడింగ్, అన్లోడింగ్, స్టాక్ వెరిఫికేషన్, తరచు తనిఖీలు తదితరులపై వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు, ఆదేశాలను జారీచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, కడప,బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్వీన్, చంద్రమోహన్, చిన్నయ్య, సాయిశ్రీ, మైన్స్ శాఖ డిడి సూర్యచంద్రరావు, ఇరిగేషన్ ఎస్‌ఈ వెంకట్రామయ్య, తహసీల్దార్లు లు పాల్గొన్నారు.

అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి రైతు మృతి

విశాలాంధ్ర- కలికిరి: మండల కలికిరి మండలం అద్దువారిపల్లి గ్రామపంచాయతీ దళిత గ్రామంలో గంగాపురం రెడ్డి శేఖర్ అప్పుల బాధతో అప్పులు తీర్చలేక పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చినది, గురువారం ఉదయం 9 గంటల సమయంలో గంగాపురం రెడ్డి శేఖర్ మృతి చెందినట్లు ఆమె తెలిపారు ,ఈ విషయమై ప్రభుత్వం వారు తమకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు కోరారు.

సరళమైన తెలుగులో రామాయణం రచించిన గొప్ప కవయిత్రి:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సరళమైన తెలుగు భాషలో రామాయణం రచించి సమాజానికి అందించిన గొప్ప కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహితీవేత్త సరాల రామారెడ్డి, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు డా. విద్వాన్ గానుగపెంట హనుమంత రావు హాజరుకాగా జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్, డిఆర్ ఓ విశ్వేశ్వరనాయుడు ,ఇరత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రామాయణ మహా గ్రంథాన్ని పలువురు వివిధ భాషలలో రచించారని అయితే వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణ గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. వైయస్సార్ జిల్లా బద్వేలు వద్ద గల గోపవరం గ్రామానికి చెందిన మొల్ల రామాయణాన్ని అతి తక్కువ పద్య గద్యాలతో అత్యంత సులువమైన శైలిలో తనదైన ముద్రతో రచించి నాటి పండిత పామరుల ప్రశంసలు పొందారన్నారు. మానవీయ విలువలకు ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు.తొలి తెలుగు రచయిత్రిగా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని మొల్ల పదులపరుచుకున్నారని అన్నారు.మొల్ల జయంతి ఉత్సవాల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథులతో కలిసి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,సిపిఓ హాజరతయ్య, మొల్ల సాహితీ పీఠం సభ్యులు, బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో పోలీసుల తనిఖీలు

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో గురువారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్పీ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలోని ఆర్.టి.సి బస్ స్టాండ్, మేకల దొడ్డి, తదితర ప్రాంతాల్లోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్‌లు, ప్రముఖ ఆన్ లైన్ మార్కెటింగ్ కంపెనీల గోడౌన్ లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి, ఎస్.ఐ మల్లిఖార్జున రెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

15 లోపల పాత బకాయిలు చెల్లించాలి

ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ పరిధిలో ఉన్న షాపులు యజమానులు గతంలో ఉన్న పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఒక ప్రకటనలో తెలియజేశారు. బ్రహ్మంగారి ఆలయం పరిధిలోని ఉన్న దేవస్థానం (సర్వేనెంబర్ 448) 7 -18 సెంట్లులో నిర్మాణం చేసి అంగళ్లకు లీజుకు ఇవ్వడం జరిగిందని గత పాత బకాయిలు 2022, నుండి 2023 వరకు మరియు 2024-2025 వరకు పెండింగ్లో ఉన్న బకాయిలను ఈనెల 15 తేదీ లోపల చెల్లించకపోతే సాయంత్రం ఐదు గంటల లోపల వారి అగ్రిమెంట్లను రద్దుచేసి బహిరంగంగా వేలం పాటల ద్వారా బయట వ్యక్తులకు ఇవ్వడం జరుగుతుందని దేవదాయ శాఖ కమిషనర్, ఆర్‌సి నెంబర్, డిపి1 వన్ బార్ 25030/ 50/2022 తేదీన 26.12.2022 ప్రకారం వారి ఆదేశాల మేరకు నోటీసులు కూడా జారీ చేశామన్నారు. జరుగుతుందని అంగళ్ల యాజమాన్యాలు ఇచ్చిన గడువు లోపల దేవస్థానం కార్యాలయంలోని చెల్లించి ఈ సంవత్సరానికి 2025-2026 వారికి అగ్రిమెంట్ చేయుటకు మఠం యాజమాన్యం అంగీకరించబడదు. షాపులు హక్కులను కోల్పోతారని బహిరంగంగా వేలంపాటలు జరిపి వేలంపాటలో అధికంగా పాటలో పాల్గొన్న వారికి ఇవ్వడం జరుగుతుందని ఆలయ అధికారి తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

(మొదటి పేజీ తరువాయి) రూపకల్పన, వర్క్ ఫ్రం హోం సర్వే, ఇతర అంశాలపై జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డివిఎల్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఈలు, ఏఈలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24,25 తేదీలలో విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సమావేశం ఉందన్నారు. 2029 నాటికి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటిని ఏర్పరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ బీసీలకు రూ. 50వేలు చొప్పున అదనంగా ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. గృహ నిర్మాణ శాఖ డీఈ,ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీలు కృషి చేయాలని సూచించారు. పి4, వర్క్ ఫ్రం హోం సర్వేలను పక్కాగా చేయాలని సూచించారు. ఈ నెల 19లోగా నాణ్యతగా పరిష్కరించాలని చెప్పారు. ఓటర్ల నమోదులో భాగంగా ఫారం-7లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, డివిఎల్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ డిఈలు, ఏఈలు, పంచాయతీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్ళు సాంప్రదాయానికి నిలయాలు

:ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పూర్వకాలం నుంచి కొనసాగుతున్న తిరునాళ్ళు తెలుగు వారి సాంప్రదాయానికి నిలయాలు అని అటువంటి శ్రీశ్రీశ్రీ కనక రుద్రమ్మ తిరునాళ్ళు ను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కడప (కుడ) డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపా నందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి పేర్కొన్నారు.పుల్లంపేట మండలం దేవరకొండలో జరిగే శ్రీశ్రీశ్రీ కనక రుద్రమ్మ తిరునాళ్ళు కమిటీ మరియు గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు ముక్కా వరలక్ష్మి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ కనక రుద్రమ్మ తిరునాళ్ళలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని భక్తిశ్రద్ధలతో వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల రఘునాధరెడ్డి, తనయులు మహేంధర్ రెడ్డి, సాలవ రమణరాజు, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ కనక రుద్రమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

శ్రీ రాజేశ్వరి నర్సింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్థానిక శ్రీ రాజేశ్వరి నర్సింగ్ కళాశాలలో గురువారం నాడు ఫ్రెషర్స్ డే 2కె25ను ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రామాంజనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్‌బాబు, గౌరవ అతిథులుగా చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, ఎస్వారైటి ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి హాజరయ్యారు. ఈ సంధర్భంగా సూపరింటెండెంట్ డా.ఆనంద్ బాబు మాట్లాడుతూ ఈరోజు మీరు మీ జీవితములో కొత్త ప్రయాణమును ప్రారంభించబోతున్నారని, నర్సింగ్ అనేది సమాజంలో ఒక ప్రత్యేక పాత్రతో కూడినది అని అన్నారు. చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ జాతి, కులము, మతము తేడా లేకుండా గౌరవించేది ఒక్క వైద్య సేవ రంగములోనే వారికి అని అన్నారు. వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ కోర్సును పూర్తి చేసుకొని కేవలం ధనార్జనకు కాకుండా సమాజ సేవకు మీ వంతు కృషి చేయాలన్నారు. ఎస్వారైటి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ సీనియర్లకు గౌరవం ఇచ్చి సోదరభావము కలిగి నాలుగు సంవత్సరాల కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం సీనియర్లు జూనియర్లకు కోర్సుకు సంబంధించిన సందేహాలను వారి అభిప్రాయాలను ఒకరికి ఒకరు పాలుపంచుకున్నారు. అనంతరం విధ్యార్ధిని, విధ్యార్థులు ఈ పాటలు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యను భ్రష్టు పట్టించిన జగన్మోహన్ రెడ్డి

పోతు గుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర - రాజంపేట: పరిపాలన మీద అవగాహన లేని సైకో మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వైద్య, విద్యను కూడా భ్రష్టు పట్టించారని ,దీంతో 2500 సీట్లు ను వైద్య విద్యార్థులు కోల్పోయారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు ఉన్నారు. గురువారంరాజంపేట బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి, రాష్ట్ర వైద్య, విద్యను భ్రష్టు పట్టించి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఏపి కి 17 మెడికల్ కాలేజీలను మంజూరు చేసి, గ్రాంట్లు, రుణ రూపంలో రూ. 4900 కోట్లు ఇస్తే, చేతకాని సీఎం పులివెందులతో సహా, ఒక్క కాలేజీకి కావలసిన వసతులు పూర్తి చెయ్యలేదని ఆరోపించారు. మంజూరైన నిధులు ఖర్చు పెట్టాల్సిన మొత్తం రూ. 8480 కోట్లలో కేవలం 15% మాత్రమే నాలుగేళ్లలో ఖర్చు చేసి మిగిలిన నిధులను దారి మళ్లించారని పేర్కొన్నారు.. ఇవాళ వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు శాపంలా మారిందన్నారు. ముఖ్యంగా జీవో 108 తెచ్చి పేదలకు ప్రభుత్వ కళాశాలల్లో రూ.15000 లకు అందాల్సిన వైద్య,విద్యను రూ. 25 లక్షల దాకా పెంచి పేదల వ్యతిరేకి పెత్తందారు జగన్ అని తెలిపారు. వైసిపి హాయంలో మంజూరైనవి కాలేజీ పురోగతి చూసినా పునాదులకే పరిమితం అయ్యాయని ఆరోపించారు.మదనపల్లి, ఆదోని, అమలాపురం, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు వైద్య కళాశాలల పురోగతి చూస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయనీ, వీటిలో వైద్య,విద్యను ఎలా చెప్పాలో జగన్మోహన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్నుపోగుల ఆదినారాయణ ,పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆగిపోయిన పక్కా గృహాలకు

అదనపు సహాయం ప్రకటించిన ప్రభుత్వం:డిఇఇ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చెందిన ఆగిపోయిన పక్కా గృహాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం ప్రకటించిందని రైల్వే కోడూరు నియోజకవర్గ హౌసింగ్ డిఇఇ కలమల మురళీకృష్ణ గురువారం సాయంత్రం పాత్రికేయులకు తెలిపారు.ఎస్సీ,మరియు బిసిలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు చొప్పున అందించనున్నదన్నారు. పక్కా గృహాలు ఆగిపోయిన ప్రతి లబ్ధిదారుడు ముందుకు వచ్చి ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిట్వేల్ మండలంలో 130, రైల్వే కోడూరు 530, ఓబులవారిపల్లి 223, పెనగలూరు 249, పుల్లంపేట 192 మొత్తం 1324 మంది లబ్దిదారులు లబ్ది పొందుటకు అవకాశం ఉందన్నారు. నిర్లక్ష్యం చేస్తే నష్టపోతారన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ సైనికుల సంక్షేమ మహార్యాలీని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప, మార్చి 13 కడప, అన్నమయ్య జిల్లాలోని మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సమస్యల తక్షణ పరిష్కారానికి ఈ నెల 16న మొట్ట మొదటి సారిగా కడప నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మహార్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో ఈ రెండు జిల్లాలకు సంబంధించిన మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులు తమ సమస్యలను పరిష్కరించు కోవచ్చు. ఈ మహార్యాలీలో జిల్లా సైనిక సంక్షేమ అధికారులే కాకుండా ఆర్మీ ఆఫీసుకు సంబంధించిన అన్ని విభాగాల నుండి రికార్డ్ ఆఫీసర్స్ పాల్గొననున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల్లో మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువులు 5,074 మంది వున్నారు. ఈ మహా ర్యాలీ ద్వారా ఆర్థిక, పెన్షన్, వైద్య పరిపాలన సమస్యలు పరిష్కరించు కోవచ్చు. క్యాంటిన్ స్టోర్ డిపార్ట్మెంట్ (సి.ఎస్.డి) స్టాళ్లు, పెన్షన్‌కు సంబంధించి స్పర్శ్ పెన్షన్ సెల్, ఇసిహెచ్ మెడికల్ క్యాంప్‌లు, జిల్లా పరిపాలన ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. మాజీ సైనికులు, మాజీ సైనికుల వితంతువుల సమస్యలు తక్షణమే పరిష్కరించ బడుతాయి. ఈ మహార్యాలీలో పాల్గొనేందు వచ్చే మాజీ సైనికులకు, మాజీ సైనికుల వితంతువులకు కడపకు ఉచిత బస్సు సౌకర్యం కూడ ఏర్పాటు చేశారు. మదనపల్లె, జమ్మలమడుగు, ముద్దనూరు, ఎర్రగుంట్ల, మైదుకూరు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల రాయచోటి, పీలేరు, పులివెందులకు చెందిన మాజీ సైనికులు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని వారి సంఘం నాయకుల ద్వారా తెలుసుకుని సద్వినియోగం చేసుకోవచ్చు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.డి రజాక్ ఖాన్ మాట్లాడుతూ ఈ ర్యాలీని సద్వినియోగం చేసుకొని మాజీసైనికులు, మాజీ సైనికుల వితంతువులు తమ సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు. వివరాలకు సెల్ నెంబరు 8688817828 లో సంప్రదించ వచ్చున్నారు.

ఘనంగా లక్ష్మిరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం ఖాజీపేట మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. రావులపల్లె ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, సుఖ, సంతోషాలతో ఉండాలని టిడిపి నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మండల నాయకులు గంగవరం ఆదినారాయణ రెడ్డి (బాబు), నెల్లూర్లప్ప యాదవ్, ఇండ్ల సుబ్బారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి సరిటాల వీరయ్య, గోవింద్ సుబ్బయ్య, దాసరి శ్రీనివాసులు, నంద్యాల సుబ్బయ్య, బత్తల శివ, నాగ మునిరెడ్డి, జయరామిరెడ్డి, నిత్యానంద రెడ్డి, బొర్రా యోగీశ్వర రెడ్డి, బొర్రా హర్షవర్ధన్ రెడ్డి, వోనూరు శ్రీకాంత్, తవ్వా శంకర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక 2టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి గుడి వద్ద నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాఖీ పౌర్ణమి సంధర్భంగా నేడు మధ్యాహ్నం 12:30గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర -ముద్దనూరు : సూపర్ సిక్స్ హామీల అమలు లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. గురువారం ముద్దనూరు లో కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ ఎన్ తులసిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల లో భాగంగా నిరుద్యోగ భృతి క్రింద నెలకు రూ 3వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదు అన్నారు.తల్లికి వందనం పథకం క్రింద ఇప్పటివరకు పైసా ఇవ్వలేదు. అన్ని వర్గాల ప్రజలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో 2014,2019, 2024 లో జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాముల బ్రహ్మానంద రెడ్డి,పెద్ద ముడియం మండల శాఖ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, ఓబయ్య,బషీర్,రాం రెడ్డి,మహబూబ్ పీర్,అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకొని 30మంది దివ్యాంగులకు రంజాన్ తోఫా పంపిణీ చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన త్రీటౌన్ సీఐ యోగేంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లింలు ఏ ఒక్కరు డబ్బు లేని కారణంగా ఈ వేడుకకు దైరం కాకూడదని గొప్ప మనసుతో ఆలోచించి దివ్యాంగుల కుటుం బాలకు చేయూత అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేపట్టాలని షాకీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్తా ఫ్, ఆసీఫ్, ఖాదర్, ఎద్దు సుబ్బరాయుడు, జ్యోతి, వెంకటలక్ష్మి, గురుప్రసాద్, వెంకటసుబ్బయ్య, భద్రుడు, కేశవలక్ష్మి, దివ్యాంగులు పాల్గొన్నారు.

మే నెల వరకు ఇండ్లు పూర్తి చేయండి :హౌసింగ్ ఏఈ.

విశాలాంధ్ర- పీలేరు: గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లు 2025 మే నెలకు పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ రమణయ్య,పీలేరు ఎంపీడీవో శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వంలో పీలేరు మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో బిసి ఎస్టి ఎస్సి లకు హౌసింగ్ లిస్ట్ లో సాంక్షన్ లో ఉన్న గృహ నిర్మాణానికి అదనంగా ప్రభుత్వం పైకము చెల్లించనిందని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.బీసీలకు 50,000 ఎస్సీలకు 50,000 ఎస్టీలకు 75000 ఈ రకంగా గృహ నిర్మాణాలు 2025 మే నెలకు పూర్తి చేసిన వారికి ప్రభుత్వం అదనంగా అందించనుందని గృహ నిర్మాణాలు పూర్తిచేయని లబ్ధిదారులకు అదనంగా వచ్చేడబ్బు చెల్లించబడదని తెలిపారు.అందులో భాగంగా ఎస్సీలకు 264,ఎస్టీలకు 144, బీసీలకు 1371 మొత్తం కలిపి 1779 హౌసింగ్ సాంక్షన్ లిస్టులో పీలేరు మండలంలో గ్రామాలలో ఉన్నాయని వారు ఇచ్చిన గడువు లోపల ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని వారు అన్నారు.

మందపల్లి గ్రామ సమస్యలను పరిష్కరించండి

చమర్తిని ఘనంగా సన్మానించిన మందపల్లి తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట టిడిపి పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని కొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం మందపల్లి గ్రామ తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం చమర్తికి ముఖ్యంగా గ్రామ సమస్యలు, అన్నమయ్య డ్యాం ముంపుకు గురికావడంతో మందపల్లి గ్రామ అభివృద్ధికి ముఖ్యంగా ఇల్లు, నీరు, రహదారులు లాంటి మౌలిక వసతులు కల్పించాలని చమర్తిని కోరడం జరిగింది. అనంతరం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఎన్డీఏ ప్రభుత్వంలో మందపల్లి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని వారికి హామీ ఇచ్చారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ మండల అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు, కొండ శ్రీనివాసులు, మర్రి రమణయ్య, వెంకటరమణ, చంద్ర, విజయ్ కుమార్ రాజు, ప్రసాద్,పలువురు గ్రామ ప్రజలు తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ రైతులకు ఆర్గానిక్ సర్టిఫికెట్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లా డివిజన్ లో పోరుమామిళ్ల, కాశినాయన, బి.కోడూరు, బి.మఠం, కలసపాడు మండలాల్లో దాదాపుగా 4,200 మంది రైతులకు ఆర్‌వైఎస్‌ఎస్ నుండి ప్రతి రైతుకు ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు సదరు మండల ఆర్ఎస్‌కె నందు డివిజన్ ఏడీఏ మురళీధర్ రెడ్డి అధ్యక్షతన మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ శ్రీనాథ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చి సదరు సిబ్బందికి రైతుల మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. అధునాతన నమునాలలో పంటలు సాగు చేస్తే రైతులకు అధిక లబ్ధి చేసుకురుతుందో అలాంటి పంటల నమూనాలపై ట్రైనింగ్ యస్.మేరీ శిక్షణ ఇచ్చారు. డివిజన్ పరిధిలో కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు, పాల్గొన్నారు.

"చిన్న త్యాగం, పెద్ద ఆశ"

జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : క్యాన్సర్ బాధితులకు ఉచితంగా విగ్గులను అందజేసేందుకు హెయిర్ ఫర్ హోప్ ఇండియా వారి సహకారంతో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడప స్థానిక శ్రీ వివేకానంద మహిళ డిగ్రీ కళాశాల నందు కేశాలు దాన కార్యక్రమం మరియు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ తేజస్వినీ మాట్లాడుతూ క్యాన్సర్ ఏ విధముగా వస్తుంది దానిని ఎలా నిర్మూలించాలి అనే అంశాలపై ఆమె సందేశాన్ని తెలియజేస్తూ, క్యాన్సర్ బాధితులు కీమోథెరపీ ద్వారా చికిత్స పొందుతున్నప్పుడు తమ కేశాలు ఊడిపోయి నిరాశ చెందుతారని, ఈ కేశాలు దానంచేసే కార్యక్రమం ద్వారా కొంతమందికైనా విగ్గులు అందజేయొచ్చని మరియు తాను కూడా ఒక సమయంలో తన కేశాలని దానం చేశానని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ డివిఎస్ఆర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్‌తో పోరాడుతున్న వారికి తమ వంతు సహాయం చేయాలనే సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించినందుకు జేబీవీఎస్ సంస్థకు అభినందనలు తెలియజేశారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయినా అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనీ తమ కేశాలను దానం చేసి క్యాన్సర్ చికిత్స పొందుతున్న రోగులకు శారీరక మానసిక ధైర్యాన్ని పెంచేలా ముందుకొచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సిఆర్‌ఐ దినేష్, సంస్థ సభ్యులు కాశి, సిరి, కార్తీక్, తేజు, కీర్తన 15 మంది కేశాల దాతలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -అట్లూరు: బద్వేల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బద్వేల్ నియోజకవర్గం మాజీ యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి సహకారంతో పలువురు విద్యార్థులకు బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి చేతులమీదుగా ఎగ్జామ్స్ కిట్ లుపంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి, గాజులపల్లె జయ సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి,వెంకట సుబ్బా రెడ్డి, మల్లికార్జునరెడ్డి, గోనుగుంట్ల సుబ్బారెడ్డి, జమ్మన శేఖర్ రెడ్డి ప్రతాపు రెడ్డి,వంకెల రామ సుబ్బారెడ్డి,మండల కోఆప్షన్ నెంబర్ అల్లా, సుకేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

దాల్మియాకు రైతుల పట్ల నిర్లక్ష్యం తగదు

ఎంపీ అవినాష్, ఎమ్మెల్సీ పిఆర్

విశాలాంధ్ర-మైలవరం : మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామ పరిసరాలలో వున్నా దాల్మియా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యానికి భూములు ఇచ్చిన రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదని కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి హితవు పలికారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని దుగనపల్లె గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్సీ పర్యటించి ఇటీవల కాలంలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ వలన వచ్చే దుమ్ము, దూళి కారణంగా మిరప పంట దెబ్బతినడంతో అప్పులు ఎక్కువై ఆత్మహత్య చేసుకున్న చీపాటి మోషే కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ అధ్యక్షులు జగన్ ఆదేశాల ప్రకారం పార్టీ తరుపున ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్సీ విలేఖరులతో మాట్లాడుతూ నవాబుపేట, దుగ్గనపల్లి గ్రామ ప్రజలు,రైతులు ఇబ్బందులు పడుతున్న దాల్మియా యాజమాన్యం వారు సమస్యలు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరియైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ మరి యు రెవెన్యూ డిపార్ట్మెంట్ సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పబ్లిక్ హియరింగ్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. దాల్మియా యాజమాన్యం తో మాట్లాడి నావాబుపేట,దుగ్గనపల్లి,చిన్న కొమెర్ల గ్రామాల ప్రజలు,రైతుల సమస్యలు పరిష్కారం అయిన తర్వాత ప్లాంట్ పెంపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నేతలు పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, నావాబుపేట భాస్కర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి మరియు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాల



విశాలాంధ్ర -ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం వెంకటాయపల్లి గ్రామ ఓబులేసు కొనలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి తిరునాల మహోత్సవం 14వ తేదీ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆయన సతీమణి లక్ష్మమ్మ లు తెలియజేశారు శుక్రవారం ఉదయం స్వామివారికి అభిషేకం హోమము పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు రాత్రి 8 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవం తొమ్మిది గంటలకు సినీ ఆర్కెస్ట్రా వారిచే పాటకచేరి ఉంటుందన్నారు మధ్యాహ్నం మూడు గంటలకు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడు చమర్తిజగన్మోహన్ రాజు చేతుల మీదుగా ఎద్దులతో బండలాగుడు పోటీలు ప్రారంభిస్తారు. సీనియర్ కేటగిరి వృషభ రాజులచే బండ్ల వీళ్ళు పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు.

నేటి నుండి శ్రీ కొండా శింగరాయ స్వామి

ఆరాధన ఉత్సవము

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : పరిధిలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయ స్వాముల వారి ఆరాధనోత్సవ కార్యక్రమాలను ప్రారంభమైతాయని, బ్రహ్మంగారి మఠం సమీపంలో మిట్టమానుపల్లె మార్గ మధ్యములో వెలిసి ఉన్న త్రికాల వేది, మహా మహిమోన్నత యోగులైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయస్వామి వారి ఆరాధనోత్సవములు ప్రతి ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి పర్వదినమున ఉత్సవములు భక్తజనుల సహకార ములతో వైభవముగా జరుగుతాయి. అలాగే స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ మాస శుద్ధ పౌర్ణమి సరియగు తేది 14-03-2025 శుక్రవారము ఆరాధనోత్సవ శుభదినమున శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కొండా శింగరాయస్వామి వారి సన్నిధిలో నిర్వహించు విశేష అభిషేకము, ప్రత్యేక పూజలు, హరిభజన అన్నదానము మొదలగు కార్యక్రమములలో భక్తాదులందరు పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ స్వాములవారి కృపాకటాక్ష వీక్షణములు పొంది తరించగలరని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి బి.వి.నరసయ్య తెలిపారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మానవతా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవతా సభ్యులు గురువారం సుండుపల్లెలో ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరానికి ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్,గుండె వైద్య నిపుణులు హాజరవుతారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డంపింగ్ యార్డు స్థలం సమస్యను పరిష్కరించాలని

రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల నగర పంచాయతీలో డంపింగ్ యార్డ్ స్థలం ఎంపికపై మార్కెట్ యార్డ్ నందు రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి సిపిఐ జమ్మలమడుగు నియోజకవర్గ సమితి కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల నగర పంచాయతీలో డంపింగ్ యార్డ్ స్థలం కొరకు గత కొంతకాలంగా కొన్ని ప్రాంతాల్లో పరిశీలన చేసినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. అందుకని కడప తాడిపత్రి రోడ్డు దక్షిణ భాగాన ఐసిఎల్ కాంపౌండ్ వంకకు మధ్యన ఉన్న దాదాపు 3 ఎకరాల పైబడి బంజరు భూమి ఉన్నదని దాన్ని డంపింగ్ యార్డ్ కు ఉపయోగించాలని సమావేశానికి తెలియజేశారు. కాగా ఐసిఎల్ కాంపౌండ్ దగ్గర ఉన్న మూడు ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి మడక శివ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు టిసి ఓబుల్ రెడ్డి, వైసీపీ జయ రామకృష్ణారెడ్డి, బీసీ సంఘం నాయకులు మాడిశెట్టి శివ, విష్ణు మోహన్ రెడ్డి, బీసీ సంఘం ఎర్రగుంట్ల మండల ప్రెసిడెంట్ గుడి పాటి నరసింహులు, నెల్లూరు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎసి సెల్ నాయకులు గొర్రె ఓబయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్, సిపిఐ మండల కార్యదర్శి జి.భవానిశంకర్, బ్రహ్మానంద రెడ్డి, బిఎంషరీఫ్,రమణారెడ్డి,దయాకర్ రెడ్డి, జయరాం రెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో

స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులు 'ఓపెన్ హౌస్' నిర్వహించారు. గురువారం 250 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు "ఓపెన్ హౌస్" కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల అత్యాధునిక ఆయుధాల గురించి, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, సమాచార సాంకేతికత గురించి ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు నిష్ణాతులైన పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు. మొబైల్ అధిక వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్, మహిళల స్వీయ రక్షణ, శక్తి యాప్ గురించి, అవసరం అయితే వెంటనే పోలీస్ స్టేషన్లను ఆశ్రయించి సహాయం పొందాలని, డైల్ 100/112 గురించి,1098 నెంబర్ల గురించి అవగాహన, ఆనందంగా జీవించేందుకు అవలంభించాల్సిన విధానాలను గురించి అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, అడ్మిన్ వి.జె.రామకృష్ణ, ఆర్ఎస్ఐలు అమరనాథ్ రెడ్డి, రవి, పోలీసు సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి, స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నగర పంచాయతీ పరిధిలోని ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లె రోడ్డు, రాణివనం, వినాయకనగర్, సుందరయ్యనగర్, ప్రొద్దుటూరు రోడ్డు, ఎస్టేట్ ప్రాంతాల్లో నేడు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియదర్శన్ రెడ్డి తెలిపారు. ఉదయం 8.30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని ఈ సమయంలో ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ లైన్లలో మరమ్మత్తు పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

చిత్రాడకు తరలిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి జమ్మలమడుగు జనసేన పార్టీ ఇంఛార్జి నల్లం శెట్టి నాగార్జున ఆధ్వర్యంలో భారీగా బయలుదేరారు. గురువారం నాగార్జున పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ 12 వ ఆవిర్భావ దినోత్సవం మాకు ఒక పండుగ అన్నారు. 15 రోజుల ముందే తెలుగువారి ఉగాది నేడు పిఠాపురంలోని చిత్రాడలో చూడబోతున్నామన్నారు. జమ్మలమడుగు నుంచి 2 బస్సులల్లో బయలు దేరుతున్నా మని తెలిపారు. ఇది మాకు ఒక విజయోత్సవం అన్నారు. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం, కొండాపురం, ముద్దనూరు మండలాల అధ్యక్షులు పవన్ కుమార్, కాటమ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌళిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర-గాలివీడు: గత ప్రభుత్వంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటు చేసిన నిరుపేద గృహాలకు మౌళిక సదుపాయాలను ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం చేనేత అధ్యక్షుడు ఒర్సు వీరభాస్కర్ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని గోరాన్ చెరువు గ్రామం నూలివీడు మార్గంలో ఉన్న నల్లగుట్ట లేవుట్ ను లబ్దిదారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగుట్టలో దాదాపు 140 పట్టాలను మంజూరు చెయ్యగా అందులో కొందరు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోగా మరికొందరు మధ్యలోనే నిలిపివేశారన్నారు.అలాంటి వారికి పెండింగ్ బిల్లులను చెల్లించి అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ముఖ్యంగా కాలనీల్లో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టేలా రోడ్లు,వీధి దీపాలు,మరుగు కాలువలు,నీటి కుళాయిలను ఏర్పాటు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

పశువైద్యశాలలో మౌలిక సదుపాయాలు కరువు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని పశు వైద్యశాలకు కనీసం వసతులు, అక్కడ పనిచేసే సిబ్బందికి వసతులు లేకపోవడం అక్కడ ఇద్దరు మహిళలు పని చేస్తూ మరో కొంత మంది పురుషులు కూడా సహాయ సంచాలకులు ఏడి 14 సచివాలయంలో పనిచేస్తే సిబ్బంది పెట్టుకోవాలన్న ఎక్కువ శాతం మహిళలు ఉండడంతో అక్కడ వసతులు లేకపోవడం మహిళల సిబ్బంది వారి అవస్థలు అంతా వింత కాదని కనీసం ఈ ప్రాథమిక పశు వైద్యశాలకు మౌలిక సదుపాయాలు లేవన్నారు. వాళ్ళు మండల ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లిన పత్రికలలో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు. ఈ ప్రాథమిక వైద్యశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడం సరైన వసతులు లేకపోవడంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టి పెట్టి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని పలువురు ప్రజలు, పశు సంవర్ధకశాఖ వైద్యశాల కోరుకుంటు న్నారు.

రేపు వారపుసంతకు వేలంపాట

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మున్సిపాలిటీకి సంబంధించి 15వ తేదీ శనివారం ఉదయం 11గంటలకు వారపు సంత (మార్కెట్)కు సంబంధించి వేలంపాట నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనరు రాముడు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్తో పాటు పార్కింగ్, జంతువధశాలకు వేలంపాట ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సంబంధించి ఫీజులు వసూలు చేసే ప్రక్రియ వచ్చేనెల ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామన్నారు. సదరు వేలంలో పాల్గొనే ఆసక్తి గల గుత్తేదారులు 14వ తేదీ శుక్రవారము సాయంత్రం 5గంటలలోపు డిమాండు డ్రాఫ్టులు, వాల్యుయేషన్ పత్రాలు సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనవ చ్చునని రాముడు తెలిపారు.

నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్ సాయి నైపుణ్య -2కె25 నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటి: ప్రణాళికబద్దంగా చదవాలని వివిధ కళాశాలలు నిర్వహించే వర్క్ షాప్స్, సెమినార్, వెబి నార్, టెక్నికల్ క్విజ్ వంటి అంశాల పోటీలలో పాల్గొనాలని డాక్టర్ కె.అపర్ణ తెలియజేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి నైపుణ్య-2కె25 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె.అపర్ణ కలికిరి ఎలక్ట్రానిక్ సమీకమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, జేఎన్టీయూ విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ వి.వెంకట రమణ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ అధిపతి, కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల కడప, శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన అన్నమాచార్య, గౌతమి, ఆదిత్య, ఎంజీఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 106 మంది విద్యార్థులు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి 66 మంది విద్యార్థులు, విద్యార్థులు హాజరై టెక్నికల్ ప్రచురణలను సమర్పించి, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు యందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెక్నికల్ సదస్సు నందు పాల్గొనడం వలన వివిధ టెక్నికల్ అంశాలను ఒకేచోట ప్రదర్శించి, చర్చించడం వలన అనేక అంశాలపై అవగాహన కలుగుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవడం జరుగుతుందని వివరించారు. డాక్టర్ వి.వెంకట్ రమణ మాట్లాడుతూ ఇటువంటి టెక్నికల్ ఫెస్ట్ నందు పాల్గొనడం వలన భావ ప్రకటన స్వేచ్ఛ పెంపొందించుకుని తద్వారా వివిధ అంశాలపై అవగాహన పెంచుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించగలరని తెలిపారు. డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి సేవాగుణం అలవర్చు కోవాలని సమాజాభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. ఈ సింపోసియం నందు పోటీపడి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అతిథులను, న్యాయ నిర్ణేతగా హాజరైన బాలచంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నసత్రాల నిర్మాణానికి అనుమతివ్వాలని

కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే ఆది వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలంలో ఉన్న శ్రీశ్రీ అవధూత కాశినాయన దేవాలయం ప్రాంగణంలో గల అన్నసత్రాల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌ను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఆది, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ దగ్గుపాటి పురం దేశ్వరి, కడప పార్లమెంటు ఎన్డీఏ కూటమి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఢిల్లీలో మంత్రిని కలిశారు. దేవాలయ ప్రాముఖ్యత, విశిష్టతను వివరించిన ఎమ్మెల్యే ఆది అన్నసత్రాల నిర్మాణానికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి వివరిం చారు. స్పందించిన మంత్రి భూపేందర్ యాదవ్ సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్ర`మంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, కడప పార్లమెంటు బీజేపీ ఇన్‌చార్జి బొమ్మన సుబ్బరాయుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి రైతు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో డివిజన్ స్థాయి కె.వి పల్లి మండలం , పీలేరు మండలం రైతులకు జాతీయ మిషన్ -వంట నూనెలు -నూనె గింజ లు అంశం పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వై.వి రమణారావు వేరుశనగలో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి , పీలేరు మండలం రైతులు. రైతు సేవ కేంద్రం సిబ్బంది జహీర్ ,ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాదవశాత్తు మత్స్యకార్మికుడు మృతి

విశాలాంధ్ర- పీలేరు: ప్రమాదవశాత్తు మత్స్యకార్మికుడు మృతి చెందిన సంఘటన పీలేరు మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.....పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం ఎగువ హరిజనవాడ కు చెందిన ఆరుమడకల సుబ్రహ్మణ్యం (55) వారి గ్రామం సమీపంలోని చింతలచెరువులో చేపలు పట్టడానికి వెళ్ళాడు ప్రమాదవశాత్తు నీటమునిగి కాళ్లకు వల చుట్టుకుని నీటిలో మునిగిపోవడంతో స్థానికులు గుర్తించి కాపాడే ప్రయత్నం చేశారు.. ఊపి రాడక చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన... ఎన్టీఆర్ హౌసింగ్ గృహాలు ఇప్పటికే మంజూరు అయి ఉండి ఇప్పటివరకు ప్రారంభించని వారు త్వరితగతిన ప్రారంభించినచో బిసి, ఎస్సి లకు 50 వేల రూపాయలు అదనంగా, అదే విధంగా ఎస్టీలకు 75 వేల రూపాయలు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూ రు చేయడం జరిగిందని పీలేరు గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి డి ఈ రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్ పాల్గొన్నారు.

శత వార్షికోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- మదనపల్లె : ఈ నెల 16న బి.కొత్తకోటలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శత వార్షికోత్సవాల కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి.హరినాథ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్రకార్యవర్గ సభ్యులు .కామ్రేడ్ ఏ.రామానాయుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య తదితరులు హాజరవుతున్నారన్నారు. సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టి, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ టీ. కిష్టప్ప, తంబళ్ళపల్లి నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి, మొలకలచెరువు మండల కార్యదర్శి కే.అంజనప్ప, కార్యవర్గ సభ్యులు యస్. బషీర్ ఖాన్, జి.రఘునాథ్ ఎస్.తంబయ్య శెట్టి, రైతు సంఘం మండల కార్యదర్శి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధి పరమావధిగా భావించే సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం అని ఎస్టీయు కాశి నాయన మండల అధ్యక్షులు రవీంద్రబాబు అన్నారు.మండలంలోని జడ్పీహెచ్ఎస్ కోడిగుడ్లపాడు, కేజీబీవీ వరికుంట్ల పాఠశాలల యందు పదవ తరగతి విద్యార్థులకు అరవై మందికి పరీక్షా సామాగ్రిని సీనియర్ నాయకులు వాకా చంద్రశేఖర్ మరియు జ్యోతి మహేష్ సహకారంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మేర్సెమాలినీ, సిపి యస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం నారాయణ, రామక్రిష్ణారెడ్డి, రాజగోపాల్,వెంకట రామయ్య,పీర్ బాషా,పిచ్చయ్య,ప్రసాద్,జోజిరావు, జగదీష్ కుమార్ పాల్గొన్నారు.

మిట్స్ లో మెడిటేషన్, యోగాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మదనపల్లె: అంగళ్ళులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల నందు బి.టెక్ విద్యార్థులకు కళాశాల స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ మరియు యోగ అండ్ మెడిటేషన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మెడిటేషన్ మరియు యోగ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైసూర్ కు చెందిన వెంకట కామేశ్వర రావు, డైరెక్టర్, మరియు డాక్టర్ శివ ప్రకాష్ , ప్రిన్సిపాల్, దత్త క్రియ యోగ ఇంటర్నేషనల్ సెంటర్ పాల్గొన్నారు. కార్యకమంలో డైరెక్టర్ వెంకట కామేశ్వర రావు మాట్లాడుతూ శాంతి గా ఉండాలని, మనకు ఏది మంచి ఏది చెడు అను నిర్ధారించుకుని శక్తి ఉండాలి. మనస్సును ఏకాగ్రతపై తీసుకురావడానికి మెడిటేషన్ అనేది చాలా అవసరం. తద్వారా మన శరీరం మరియు మనస్సు యవ్వనం గా ఉంటాయి. మనకు ఒత్తిడిని జయించే శక్తి మనకు వస్తుంది. కావున ప్రతి ఒక్కరు ప్రతి రోజు 20 నిమిషాల పాటు మెడిటేషన్ చేయాలనీ అన్నారు. ధ్యానం మనస్సుకు విశ్రాంతతనిస్తుందిఅని, ధ్యానం ప్రభావం శరీరంపై స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. ఒక వ్యక్తి ధ్యానం చేసినప్పుడు ఈ భాగం చురుగ్గా పనిచేస్తుందని, ఫలితంగా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి అని అన్నారు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఒత్తిడిని నుంచి దూరమై ప్రశాతంగా ఉండేలా చేస్తుందని అన్నారు. ఈ కార్యకమం లో స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత, ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరం, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు టి వెలమవారిపల్లె చెరువుకు నీరు విడుదల

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె పంప్‌హౌస్ నుంచి సదరు మండలంలోని టి వెలమవారిపల్లె చెరువునకు శుక్రవారం నీటిని విడుదల చేయనున్నట్లు టిడిపి మండల ఇన్‌చార్జి తుంగభద్ర ప్రాజెక్టు హైలెవల్ కెనాల్ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, మండల పరిశీలకులు రఘునాథరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా అటు తాగునీరు ఇటు సాగునీటికి ఇబ్బందులు లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందుబాటులో ఉండే కూటమి నాయకులు రావాలని వారు కోరు.

పక్కా గృహాల లబ్దదారులకు ప్రభుత్వం ఆదనంగా ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని పక్క గృహాల నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ఇండ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం మంజూరు చేసిందని హౌసింగ్ డీఈ వెంకట సుబ్బరామయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 2365 పక్క గృహాలు మంజూరు కాగా అందులో 1119 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన పక్క గృహాలు వివిద దశలో నిర్మాణంలో ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం అదనంగా ఆర్థిక సాయం అందించిన వారిలో ఎస్సీలకు రు.50 వేలు ఎస్టీలకు రు.75000 బీసీలకు రు 50 వేలు రూపాయలు చొప్పున గృహాలు నిర్మించుకోవడానికి ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. మొత్తం గృహాలు ఎస్సీలు 120 ఎస్టీలు 15 బీసీలు 282 గృహాలకు నిధులు అదనంగా మంజూరు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పక్క గృహాలు లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా. ఈవోపి ఆర్ డి పట్నాయక్. హౌసింగ్ ఏఈ. కే ఎన్ ఎం ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

దళితవాడలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం టౌన్ పరిధిలోని దళితవాడలో లో గురువారం మేకపాటి నందకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం సమక్షంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు హరిజనవాడలోని ప్రజలకు బిపి షుగర్ మోకాళ్ళ నొప్పులు కంటి సమస్యలు వివిధ రకాలైన విష జ్వరాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనది మరియు గ్యాస్ ట్రబుల్ బీపీ షుగర్ జ్వరము మలేరియా టైఫాయిడ్ ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం కూడా జరిగినది.

మార్చి 17న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల విధులు బంద్

విశాలాంధ్ర-మదనపల్లె: 2022 నుండి పారిశుద్విభాగంలో పనిచేస్తున్న కార్మికులకి పనిముట్లు ఇవ్వలేదని ఉన్న పనిముట్లనే మరమ్మత్తులు చేయడం అవి రెండు రోజులకు రిపేర్ రావడం లేదా విరిగిపోవడం జరుగుతున్న తరుణంలో గతంలో ఎన్నోసార్లు కమిషనర్ దృష్టికి తీసుకొని పోయిన వారి యొక్క సమస్యల పరిష్కరించలేదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అనుబంధం మదనపల్లి అధ్యక్ష కార్యదర్శులు సురేష్ కుమార్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలపై మార్చి 17వ తారీఖున పూర్తిగా పారిశుద్ధ్య పనులు నిలుపుదల చేస్తామని తెలిపారు. రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న నూని సోపులు చెప్పులు ఇవ్వాలని, విజయవాడ వరదయుపతుల్లో పనిచేసిన కార్మికులకి 6000 రూపాయలు లేదా వారికి రెండు జతల బట్టలు ఇవ్వాలని ఎన్ని మార్లు మున్సిపల్ అధికారులకు తెలియపరచిన కార్మికులకి రావలసినటువంటి ఈపీఎఫ్, ఏఎస్ఐ ప్రధానమైన సమస్య తీరక కాలికంగా ఉన్న సమస్యను మదనపల్లి పూరపాలకంలోని ఒకరిని ఈపీఎఫ్ ఇఎస్ఐ కి కేటాయించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెప్పిన కూడా అధికారులు పట్టించుకోలేదన్నారు.ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ముబారక్. పట్టణ కార్యదర్శి తిరుమలప్ప మాట్లాడుతూ కరోనా సమయంలో తీసుకున్న కార్మికులకి గత ఎనిమిది నెలల నుండి రెండు నెలలకు ఒక జీతం మూడు నెలలకు ఒక జీతం తప్ప పూర్తిగా నెలనెలా జీతాలు వచ్చే పరిస్థితుల్లో లేని పరిస్థితి ఈ మదనపల్లిలో ఏర్పడిందన్నారు మదనపల్లి పరిశుభ్రతను కాపాడుటకు పారిశుద్ధ్య కార్మికులకి పనిముట్లు అందించాలని కోరడం జరిగింది. లేనిపక్షంలో మార్చి 17వ తారీఖున మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులందరూ విధులు బహిష్కరించి మా యొక్క సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు విధులకు హాజరయ్యే ప్రసక్తే లేదని మదనపల్లి మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పృధ్విరాజ్, వంశీ, నాగరాజు, ఇంద్రాణి, శేఖర, ఓబులేష్, శ్రీనాథ్, అన్నపూర్ణ, ఈశ్వరమ్మ, రేణుక, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే పార్టీ వైసిపి

నిత్య పూజయ్య, కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల పోరాటాల నుండి పుట్టిన పార్టీ, నాలుగేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చే పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నే అని మండల యువజన విభాగ అధ్యక్షులు పేరు సాముల నిత్య పూజయ్య, ఉపాధ్యక్షులు కార్తీక్ రెడ్డిలు అన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ 15 సంవత్సరాలకు ముందు పార్టీ పుట్టిందని ఇప్పటికి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలు అధికారం లేకపోయినా ఒత్తిళ్లకు తట్టుకొని నిలబడ గలిగిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రతి ఒక్క హామీని నెరవేర్చిన ఘనత మా జగన్ రెడ్డి దేనని అన్నారు. జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ ఇన్చార్జి రామాంజనేయులు రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలపరుస్తామని యువజన విభాగంలో యువ కులతో కలిసి పార్టీని ముందుకు నడిపిస్తామని వారు పేర్కొన్నారు.

ఛలో తిరుపతి కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రామసముద్రం : ఛలో మాల -చలో తిరుపతి కరపత్రాలను గురువారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగావీరు మాట్లాడుతూ ఈనెల 23 తిరుపతిలో పెద్ద ఎత్తున ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బహిరంగ సభ జరుపుతున్నట్లు తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పుడు లేని ఎస్సీ వర్గీకరణ నేడు ఎలా సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం దళితుల మధ్య చిచ్చు పెట్టి వర్గీకరణ తీసుకొచ్చిందని ఆరోపించారు .అన్నదమ్ముల్లా ఉన్న దళితుల మధ్య వర్గీకరణ పేరుతో కులాల కుంపట్లు పెట్టిందని మండిపడ్డారు. మండలంలోని మాల కులస్తులంతా పెద్ద ఎత్తున తిరుపతిలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మట్లవారిపల్లి కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి శివశంకర్ బాలాజీ ,జయరాజ్, రామాంజులు, నారాయణస్వామి శివ శేషాద్రి నరసింహులు నాగరాజా రమణ పాల్గొన్నారు

ఆదిత్యలో యోగ ఫర్ సక్సెస్‌పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె, ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ సెంటర్ మదనపల్లె, ఆధ్వర్యంలో యోగ ఫర్ సక్సెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట కామేశ్వరరావు, డైరెక్టర్ దత్తక్రియ యోగ ఇంటర్నేషనల్ మైసూర్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. అలాగే డాక్టర్ శివప్రకాష్, ప్రిన్సిపల్ దత్త క్రియ యోగ ఇంటర్నేషనల్, మైసూర్. మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవడంతో పాటు ఏకాగ్రత పెంచుకొని, విద్య, ఉద్యోగ, జీవన విజయాలను సులభంగా సాధించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు, హుమ్యూనిటీస్ అండ్ సైన్స్ విభాగ్యపతి డాక్టర్ టి అమర్నాథ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై అరుణ్ కుమార్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, అధ్యాపకులు అశోక్ కుమార్, హేమలత, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గృహా నిర్మాణ లబ్ధిదారులకు ఆదనపు సాయం

ఎస్సీ,బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు

విశాలాంధ్ర- గాలివీడు: గృహనిర్మాణ లబ్ధిదారులకు అదనపు సాయం అందిస్తున్నట్లు ఎంపిడిఓ జవహర్ బాబు తెలిపారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ ఆసిస్టెంట్లతో ఉమ్మడిగా సమావేశం ఎర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీఎంఏవై-ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రస్తుతం ఇంటినిర్మాణం కొరకు ఇస్తున్న రూ.1.80 లక్షలకు అదనపు సాయంగా ఎస్సీ,బీసీ రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు మంజూరుకు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గృహనిర్మాణ లబ్దిదారులు అందరు ఈ అకాశాన్ని వినియోగించుకునేలా లబ్ధిదారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇళ్ళ నిర్మాణం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులను, ఇంజనీరింగ్ సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను కొనడం అమ్మడం విషయంలో ప్రజలను, దుకానదారులను ప్లాస్టిక్ వినియోగం వల్ల కలుగు నష్టాలను వివరించి చైతన్య పరచాలన్నారు. గాలివీడు మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా జిల్లాలో నిలపాలని ఇఓఆర్డీ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఇఓపిఆర్డీ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ రమేష్ నాయక్, ఎపిఓలు,పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీ రింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై గట్టు వెంకటరమణ స్వామి

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని చెంబకూరు గట్టు లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేతుడైన వెంకటరమణ స్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం హనుమంత వాహనంపై స్వామివారు ఊరేగారు ఆలయ ప్రధాన అర్చకులు స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు ఉచితంగా తీర్థ ప్రసాదాలు అందజేశారు పురవీధులలో స్వామి అమ్మవార్లను అత్యంతవైభవంగా ఊరేగించారు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు

స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మేముసైతం సేవాసంస్థ అధ్యక్షులు వంకదారి రాము పుట్టినరోజు సందర్భంగా గురువారం కడప నగరంలోని పాతబస్టాండ్ వద్ద మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఏర్పాటుచేసిన చలివేంద్రం నందు పేదలకు అన్నదానం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు అయ్యావారయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాము పుట్టినరోజు సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఎంతోమంది పేదలు అన్నం కొరకు ఇబ్బందులు పడుతున్నారని దూర ప్రాంతం నుండి వచ్చిన ప్రజ లకు అందుబాటులో ఉండే విధంగా పాత బస్టాండులో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశా మని తెలిపారు. రాము ను ఆదర్శంగా తీసుకొని యువత మరి కొంతమందికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు రాము, అయ్యావారయ్య, కిషోర్, నీలకంఠ, రామరాజు, నరసింహ, సురేష్, నాగేశ్వరావు, శివరాం, గురవయ్య, గిరీష్ గుప్తా, భాను, సాయి అక్షయ, సుధీర్, పాల్గొన్నారు.

ఛలో పిఠాపురం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లె: కాకినాడ జిల్లా పిఠాపురంలో శుక్రవారం నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జనసైనికులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలం టూ జనసేన సీనియర్ నాయకులు తోట కళ్యాణ్ పార్టీనేతలు పిలుపునిచ్చారు. ఇందులోభాగంగా గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఛలో పిఠాపురం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా, పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల జనసేన అధ్యక్షుడు ప్రదీప్ సింగ్, ప్రధాన కార్యదర్శి కిరణ్, అజయ్ కుమార్, సయ్యద్, మహేష్, గోపాల్, భరత్, గోపి, ప్రవీణ్ పాల్గొన్నారు.

గంజాయి మూకలను అదుపులోకి తీసుకోవాలి

ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సిహెచ్ శివ నాగేంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప పరిసరా ప్రాంతాలలో గంజాయి అల్లరి మూకలు ఎక్కువ అవుతున్నాయని, అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ సిహెచ్ శివ నాగేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల జరిగిన గంజాయి అల్లరి మూకలు మత్తులో ఆదివారం సాయంకాలం సాక్షి పేపర్ ఆఫీస్ పరిసర ప్రాంతాల నందు సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దె మద్దిలేటిపై అటాక్ జరిగింది. ఆ దాడిలో ఆయన మోకాలికి తీవ్ర గాయం చెంది రిమ్స్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న ఆయన్ని పరామర్శించడం జరిగింది. ఇది జరిగి మూడు రోజులు అవుతున్న ఇంతవరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. ఈ దాడికి పాల్పడి పరారీలో ఉన్న అల్లరి గంజాయి ముకలను అదుపులోకి తీసుకొని శిక్షించాలన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని దాడికి పాల్పడిన వారిపై అటెంటు మర్డర్ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

అనాథ వృద్ధుడినికి హెల్పింగ్ మైండ్స్, చైతన్య సర్వీస్ సొసైటీ అంత్యక్రియలు

చైతన్య ఆశ్రమ చిన్నారులు ఘన నివాళి

విశాలాంధ్ర-మదనపల్లె: కుల,మతాలకు అతీతంగా సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థలు. మదనపల్లె చైతన్య ఆశ్రమంలో నెల నుండి ఆశ్రయం పొందుతున్న వృద్ధుడు నేడు చనిపోవడంతో టూ టౌన్ పోలీస్ శాఖ వారికి సమాచారం అందించి అతని అంత్యక్రియలు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో ఇస్లాం సాంప్రదాయ బద్దంగా ఖబరాస్తాన్‌లో నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్ర మంలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్,సంస్థ సభ్యులు హనీఫ్,కిరణ్, చైతు, చరణ్, హర్ష,చైతన్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఏం.పి.ఆనందన్, చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఏ.కవిత రాణి ,చైతన్య సర్వీస్ సొసైటీ అడ్మినిస్ట్రేటివ్ జి.వి.ఎస్ బాబు పాల్గొన్నారు.

రేపు లింగాలకు ప్రత్యేక అధికారి రాక

విశాలాంధ్ర-లింగాల: లింగాలకు శనివారం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి విచ్చేస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులరెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం ఆర్థిక అసమానతలను తొలగించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేపై సమీక్షించనున్నట్లు వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశానికి సమగ్ర సమాచారంతో తప్పక హాజరుకావాల్సిందిగా సంబంధితశాఖల అధికారులకు శ్రీనివాసులరెడ్డి వెల్లడించారు. .

స్మశానాన్ని ఆక్రమించాలని చూస్తున్న వీఆర్వోపై చర్యలు తీసుకోవాలి

బడి స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన ఘటనలో సస్పెండ్ చేసిన మారని గురయ్య వైఖరి
జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసిన సిపిఐ ప్రతినిధి బృందం

విశాలాంధ్ర-కడప రూరల్ : పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం నర్సింగ్ పల్లి ఎస్సీ కాలనీ స్మశాన వాటికను ఆక్రమించాలని చూస్తున్న వీఆర్వో గురయ్య అలియాస్ బాలకృష్ణ పై చర్యలు తీసుకోవాలని గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవి కుమార్ నేతృత్వంలో గ్రామస్తులు కలిసి వినిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడపజిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్‌లో 443లో 1.80 ఎకరముల భూమిలో 1981 సంవత్సరంలో సుమారు 70 కుటుంబాలకు చెందిన దళితులకు స్మశానంను అదే గ్రామానికి చెందిన విఆర్వో జక్కుల గురయ్య అలియాస్ బాలకృష్ణ మరియు చిరంజీవి రెవెన్యూ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని గ్రామానికి సంబందించిన స్మశానంను ఆక్రమించి తన తల్లి రమణమ్మ పేరుతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి ఆన్ లైన్ చేసుకున్నారు. అప్పటి నుండి చనిపోయిన వారిని భూస్థాపితం చేయనీయకుండా బాలకృష్ణ వారి తల్లిదండ్రులు,తమ్ముడు, మరదళ్ళు గొడ్డళ్ళు,కత్తులు.మారణాయుధాలతో దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీనిపై అనేక పర్యాయాలు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో మండల తాసిల్దారు క్షేత్రస్థాయి, రికార్డులు పరిశీలన అనంతరం గురయ్య తన తల్లి పేరుతో తయారుచేసిన పత్రాలు తప్పుడు పత్రాలని, కార్యాలయం నుండి జారీ చేయబడినవి కావని, స్మశానంపై గురయ్యకు ఎలాంటి హక్కులు లేవని తాసిల్దార్ నివేదికను ఆర్డీవోకు పంపినప్పటికీ ఎలాంటి చర్యలు లేవన్నారు. కలెక్టర్, ఎస్పీలను కలిసి ప్రజాస్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ క్రింది స్థాయి అధికారులు గురయ్య పై చర్యలు తీసుకొని స్మశానాన్ని పరిరక్షించకపోగా స్మశానంలో సమాధులను తొలగించినా కేసులు నమోదు చేయకపోవడం విచారకరమన్నారు. వీఆర్వో ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని రెవిన్యూ అధికారులను ప్రలోభ పెట్టి ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడమే కాకుండా, కబ్జాదారులకు కట్టబెట్టి కోట్లకు పడగలెత్తిన వీఆర్వో గురయ్యాను తక్షణం ఉద్యోగం నుంచి తొలగించి స్మశానాన్ని పరిరక్షించకపోతే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జానయ్య, భాస్కర్ సుబ్బరాయుడు జయ రాములు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారు విధానానికి స్వస్తి పలకాలి

విశాలాంధ్ర-వేంపల్లి: నాటుసారా తయారు విధానానికి మూడు నెలల లోపు పూర్తిగా స్వస్తి పలకాలని కడప ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ పేర్కొన్నారు. చక్రాయపేట మండలం కల్లూరుపల్లి తండాలో గురువారం నవోదయం 2. లో భాగంగా నాటుసారా నిర్మూలన కోసం గ్రామసభ నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసంగి గిస్తూ గ్రామంలో 3 నెలలోపు నాటుసారా పూర్తిగా నిర్మూలిoచాలని అందుకు తగినట్టుగా గ్రామస్తులు అందరు, ఎక్సైజ్ పోలీస్ అధికారులు సహకరిoచాలని కోరారు. నాటుసారాయి వలన కలిగే నష్టాలు, వాటి నివారణ చర్యలు గురించి కడప అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేకర్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కడప అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిం టెండెంట్ ' వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ పురుషోత్తం నాయక్, డఆర్ డిఏ డిపిఎమ్ ఫారెస్ట్ ఆఫీసర్, పోలీస్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ విశ్వనాధ్ రెడ్డి, పులివెందుల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చెన్నా రెడ్డి, పులివెందుల ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టర్ సాదిక్ హుస్సేన్, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే తదుపరి కడప పోలీస్ వారి ఆధ్వర్యంలో దేగ కళాజాత బృందం అధ్వర్యంలో ప్రజలకు నాటుసారాయి వలన అనర్థాలు ఆరోగ్య సమస్యలు గురించి నాటిక పాటలు రూపంలోప్రజలకు అవగాహన కల్పించారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ క్యాంపస్‌లో సిఎస్సి విభాగంలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన ఎస్ సురేంద్ర అనే విద్యార్థి బ్లడ్ అండ్ బోన్ క్యాన్సర్ తో వేలూరు సిఎంసి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. అతని తండ్రి ఒక నిరుపేద రైతు కావడంతో తన కొడుకును కాపాడుకోవడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ట్రిపుల్ఐటీ క్యాంపస్‌లోని హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్, విద్యార్థులు, అధ్యాపకులు సహాయంతో రూ.5,02,226లు, ఆర్జీయూకేటి మిగతా క్యాంపస్‌ల నుండి దాదాపు ఒక లక్ష రూపాయలు సేకరించి మొత్తం నగదును గురువారం విద్యార్థి తండ్రి సౌలు రాజుకు పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్ చేతుల మీదుగా డీన్ అకాడమిక్స్ డాక్టర్ రమేష్ బాబు కైలాస్ డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ విద్యార్థుల సమక్షంలో అందజేశారు. దాతలు సదరు విద్యార్థికి సహకరించి ప్రాణాలు కాపాడాలని కోరారు. ఆర్థికసాయం అందించాల్సిన వారు 8688283876 సెల్ నంబరును సంప్రదించాల్సిందిగా ట్రిపుల్ఐటీ అధ్యాపకులు, విద్యార్థులు కోరారు.

కబ్జాదారుల నుండి రోడ్డును కాపాడండి

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కార్పొరేషన్ లే అవుట్ నందు రోడ్డు అని ధ్రువీకరించబడి, 40 సంవత్సరాలుగా ఆ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగిస్తూ, విద్యుత్ స్తంభాలు, మంచినీటి పైపు లైను, డ్రైనేజీ, అండర్ డ్రైనేజీ కాలువలు ఉన్న రోడ్డును, భూ బకాసురులు, మింగి వేయాలని చూస్తున్నారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. గురువారం శివానందపురం ప్రాంత వాసులతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నందు ఆందోళన చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివానందపురం పరిసర ప్రాంతాలలోని స్థలాలకు రెక్కలు వచ్చాయని, సుమారు మూడు, నాలుగు సంవత్సరాల నుండి భూ బకాసురులు అదును చూసి రహదారిని సైతం మింగి వేయాలని చూస్తున్నారని, అక్రమ దారులు భూ దాహంతో కంటికి కనిపించిన ప్రతి దానిని అది రోడ్డు! చెరువు! స్మశానం ఇలా ఏదైనా ఆక్రమించుకొని అమ్ముకొని సొమ్ము చేసుకునే పనిలో ఉన్నార న్నారు. గతంలో దీనిపై అనేక సందర్భాలలో ప్రజాప్రతినిధులకు అధికారులకు తెలియజేసినా ఎటువంటి ప్రయోజనం లేని కారణం చేతనే దారి సమస్యను పరిష్కరించేంతవరకు అధికారులేవరికీ దారి ఇవ్వమని భీష్మించి కూర్చున్నారన్నారు. ఆందోళన చేస్తున్న ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి చెంతకు కార్పొరేషన్ మేనేజరు, సిటీ ప్లానింగ్ అధికారులు వచ్చి సమస్యను అడిగి తెలుసుకుని వాటని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం ద్వారా ఆందోళన విరమించామన్నారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి వర్ణ సభ్యులు మడగలం ప్రసాద్, నాయకులు విజయ్ కుమార్, శివరాం, అజయ్, జనార్ధన్, శివానందపురం ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీమొల్లమాంబ జయంతి

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీరాముని చరితమును సరళంగా రాసిన ఘనత కవయిత్రి మొల్లదని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక రాయచోటి కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేందన్, డిఆర్వో మధుసూదన్ రావు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి అన్నారు. ఆమె రచనా శైలి చాలా సరళమైనది, రమణీయమైనదన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సురేష్, జిల్లా శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, లీగల్ అడ్వైజర్ భద్రయ్య, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, వెనుకబడిన తరగతుల శాఖ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిషేదిత ప్లాస్టిక్ కవర్లతో

మానవాళి మనుగడకు ముప్పు: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: నిషేదిత ప్లాస్టిక్ కవర్లతో మానవాళి మనుగడకు ముప్పు ఏర్పడుతుందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనరు రాముడు ఆధ్వర్యంలో గురువారం హోల్ సేల్ అలాగే రిటైల్ కిరాణా షాపు యజమానులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించకుండా గుడ్డ సంచులను వాడటం అలవరచు కోవాలన్నారు. కమిషనరు రాముడు మాట్లాడుతూ నిషేదిత కవర్లు, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నిషేదిత ప్లాస్టిక్ వాడటం వలన మానవాళికి కలిగే దుష్ప్రభావాలు అలాగే పర్యావరణముపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో కిరాణా షాపు యజమానులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనతోనే టీబీ లేని సమాజ నిర్మాణం సాధ్యం

డిప్యూటీ డిఎంహెచ్ఓ సానే శేఖర్

విశాలాంధ్ర -రాజంపేట:ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే టిబి వ్యాధి లేని సమాజ నిర్మాణం సాధ్యమని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సానే శేఖర్ ,టీబీ పరివేక్షులు జయప్రకాశ్ లు తెలిపారు. టీబీ వ్యాధి అవగాహన మాస ఉత్సవాల్లో భాగం గా గురువారం రాజంపేట మున్సిపాలిటీ పరిధి లోని ఉర్దూ పాఠశాల లోని విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శేఖర్ మాట్లాడుతూ రెండు వారాలకు పై బడి దగ్గు, రాత్రి పూట జ్వరం రావడం, ఛాతి లో నొప్పి, బరువు తగడం, ఆకలి మందగించడం, గళ్ళలో రక్తం పడటం ఇటువంటి లక్షణాలు ఉంటే టీబీ వ్యాధి అని అనుమానించి, ఆశ కార్యకర్తలను సంప్రదించి ప్రభుత్వ హాస్పిటల్ లో గల్లా పరీక్ష చేయించు కోవాలన్నారు. టీబీ వ్యాధి నోటి తుంపర్లు ద్వారా ఒకరు నుండి మరొకరికి వ్యాపిస్తుందని చెప్పారు. ఒకవేళ వ్యాధి ఉందని నిర్ధారణ అయితే 6 నెలలకు సరిపడే మందులను ప్రభుత్వం ఉచితంగా అందచేస్తుందని తెలిపారు. కావున విద్యార్థులందరూ చేయవాదిపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి ప్రజలను, కుటుంబ సభ్యులను చైతన్యవంతులను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో అప్తమాలిస్ట్ ఓబులేష్, సీనియర్ అసిస్టెంట్ ఉప్పు సిద్దరామయ్య ల్యాబ్ సూపర్వైజర్ మల్లికార్జున, ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్: మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం నందు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన ఎల్ వో సి పత్రాలను మరియు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను దీవించాలన్నారు.ఈ సందర్భంగా పాకాల రవిచంద్ర 449034 రూపాయలు, పెద్దపుత్త అన్నయ్య 120389, రూపాయలు, పందిపోటు సుబ్బమ్మ 81757 రూపాయలు, గండిపల్లి ప్రభావతి 45600 రూపాయలు, కే లక్ష్మమ్మ 43972 రూపాయలు, మన చంద్రశేఖర్ 120430 రూపాయలు, సోమల రాజు 100191 రూపాయలు, నాన్నకు శివయ్య 38700 రూపాయలు, సయ్యద్ షేక్ కిరణ్ 43795 రూపాయలు, నర్రి మల్లికార్జున నాయుడు 43911 రూపాయలు, కొండవీటి వాసుదేవ నాయుడు 78513 రూపాయలు, బస్సు రెడ్డి మంజునాథ రెడ్డి 59883 రూపాయలు, రాగి నూతల మల్లికార్జున 80519 రూపాయలు, ఆర్ల మల్లికార్జున 20000 రూపాయలు, బి. రేవతి 61920 రూపాయలు, బి విజయ్ కుమార్ 75090 రూపాయలు, టి శ్రీనివాసులు 175000 రూపాయలు, సి రామదాసు నాయుడు 107205 రూపాయలు, ఎ. పార్వతమ్మ 259914 రూపాయలు, పి శ్రీనివాసులు రెడ్డి 250000 రూపాయలను ఎల్ఓసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

చారిత్రక నాటక పితామహుడు

'కోలాచలం'

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చారిత్రక నాటక రచనలతో ఆంధ్ర చారిత్రక నాటక పితామహులు గా ప్రసిద్ధులై తెలుగు నాటకానికొక నవ్య దశను నిర్దేశించిన మహోన్నత నాటక కర్త కోలాచలం శ్రీనివాసరావని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కోలాచలం వారి172 వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కోలాచలం చారిత్రక నాటకాలకు ఆద్యుడే కాకుండా తెలుగు నేలలో తొలి శాశ్వత ప్రదర్శనశాలను నిర్మించిన రంగస్థల నిర్మాతని, వీరు దాదాపుగా 30 నాటకాలను రచించారని, తెలిపారు. 'మధురకవి'డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ ఆయన మొదటి నాటకం మదాలస అని, ఆ తర్వాత సీమంతిని, శిరోమణి, రుక్మాంగద, లవకుశ, ప్రహ్లాద వంటి పౌరాణిక నాటకాలే కాకుండా రామరాజు చరిత్ర, సుల్తానా చాంద్ బి, ప్రతాపాగ్రీయం వంటి చారిత్రక నాటకాలు రాశారని అన్నారు. కోలాచలం రచించిన రామరాజు చరిత్ర నాటకంలో పఠాన్ పాత్ర ద్వారానే బళ్లారి రాఘవకు గొప్ప కీర్తి ప్రతిష్టలు లభించాయన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ కోలాచలం వారు తమ నాటకాలన్నీ సంఘసంస్కరణ దృష్టితో రాశారన్నారు. ఈ సందర్భంగా వందలాది పాత్రలను పోషించి, వేలాది నాటకాల్లో నటించిన ముంతా వెంకటసుబ్బయ్య, పోలి చిన్న నరసింహులను ఘనంగా సత్కరించారు. బ్యాంక్ గంగయ్య, మండల చిన్న చెన్నయ్య, మురళి, బాల ఓబయ్య, మొదలైన ప్రసిద్ధ రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి పనులు: చైర్మన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపట్టామని కడప(కుడా) డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండలంలోని చిన్నంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు సుమారు 43 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయాన్ని చైర్మెన్ ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుక బడి పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు.సూపర్ సిక్స్ హామీలను దశల వారీగా అమలు చేస్తూ అందరికీ న్యాయం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామన్నారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నా యన్నారు.మరి కొన్ని పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్ రెడ్డి, పంచాయితీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు, ఎఇ ఆంజనేయప్రసాద్,ఎస్ఐ మహేష్ నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ వైవి సుబ్రమణ్యం,ఎఓ మల్లిక, తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, గంగరాజు వెంకటేశ్వరరాజు,పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మహేందర్ రెడ్డి, పిఎస్ వేణు, తమెదపాటి తిరుపాలు,సాలవ రమణరాజు,స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్ఆర్డీఏ మంత్రి నారా లోకేష్ సూచనలతో టీడీపీ బద్వేల్ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన కాశీనాయన ఆలయ నిర్మాణాల కూల్చివేత ఘటన గురించి రితేష్ రెడ్డి కేంద్ర మంత్రి కి వివరించి. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు ఇచ్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆలయ సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందించి త్వరలోనే దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని టిడిపి బద్వేల్ సమన్వయకర్త రితేష్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ పురందేశ్వరి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త భూపేష్ రెడ్డి, శశిభూషణ్ రెడ్డి, సింగారెడ్డి, ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ పెద్దలు పాల్గొన్నారు.